క్లుప్తంగా

నియామకం

బంట్వారం: ఓబీసీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జిగా తొర్మామిడి గ్రామానికి చెందిన వీరేశంను నియమించారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు కోసం ఓబీసీలను ఏకం చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఓబీసీ రాష్ట్ర చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మినీ బ్యాంక్ సేవలను వినియోగించుకోండి

కుల్కచర్ల: తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అనుబంధంగా లింగంపల్లి గ్రామంలో మినీ బ్యాంక్‌ను స్థానికులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చౌడాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. యువత స్వయం ఉపాధిని పెంపొందించుకోవడమే కాకుండా.. ప్రజలకు మేలు చేసే బ్యాంకింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామస్తులు ఈ మినీ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆర్థిక సహాయం

కుల్కచర్ల: మండల పరిధి పీరంపల్లి గ్రామానికి చెందిన సైదుపల్లి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్‌కుమార్ రెడ్డి బుధవారం లక్ష్మి కుటుంబీకులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఇందులో మైపాల్, లక్ష్మణ్, వెంకటయ్య, రాములు, వెంకటేశ్, నర్సింలు, రాములు, కృష్ణయ్య, రమేష్ ఉన్నారు.

శ్రీవారి సేవలో మహిళలు



తిరుపతిలో భక్తులు

పరిగి: తిరుమల తిరుపతిలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారి సేవలో మండల పరిధి ఇబ్రాహింపూర్ మహిళలు భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వారం రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. శ్రీవారి సేవలో.. భక్తులు అంజమ్మ, గీత, ఉమారాణి, ఉమాదేవి, లత, తలిత, సుధ, శారధ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురు చేరిక




పార్టీలో చేరిన వారితో బీజేపీ నాయకులు

ధారూరు: మండల పరిధి రుద్రారం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బుధవారం బీజేపీ చేరారు. పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు విశ్వజిత్‌రెడ్డి సమక్షంలో ఎస్టీమోర్చా వికారాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి రాజునాయక్, పార్టీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, జిల్లా నాయకులు పాండుగౌడ్, నందుల ఆధ్వర్యంలో కాషాయ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణ, మాజీ ఉప సర్పంచ్, మాజీ వార్డు సభ్యుడు, మరో 25 మంది ఉన్నట్లు రాజునాయక్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, నెల్లి విశ్వనాథం, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సమన్వయకర్తగా..

షాద్‌నగర్: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ప్రతి నియోజకవర్గానికి సమన్వయకర్తలను నియమిస్తోంది.ఈ మేరకు నారాయణపేట నియోజకవర్గానికి సమన్వయకర్తగా షాద్‌నగర్‌కు చెందిన బీఆర్ఎస్ నేత, రాష్ట్ర సహకార సంఘం మాజీ చైర్మన్ రాజావరప్రసాద్‌ను నియమిస్తూ బుధవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజావరప్రసాద్ మాట్లాడుతూ.. పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు. పార్టీ అధిష్టానం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు.

వైభవంగా రథోత్సవం



రథాన్ని లాగుతున్న భక్తులు

కడ్తాల్: మండలంలోని మైసిగండి రామాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో శ్రీ కోదండ రామచంద్రుల స్వామివారి ఉత్సవ విగ్రహాలను రథంపై అధిష్ఠింపజేసి ఆలయ పరిసరాలలో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ స్నేహలత, ట్రస్టీ శిరోలీ, ఆలయ అర్చక సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



తాండూరు టౌన్: రాఘవేంద్ర స్వామి ఆలయంలో.. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తదితరులు



తాండూరు టౌన్: ఆదర్శతులసీ నగర్‌లో మహిళల కోలాటం



పరిగి: మాదారంలో మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి తదితరులు



యాలాల: జుంటుపల్లిలో ఎమ్మెల్యే బీఎమ్మార్, ఎంపీ రంజిత్‌రెడ్డి

కనుల పండువగా కల్యాణోత్సవం

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ఆలయాలు, పరిసర ప్రాంతాలు రామనామ స్మరణతో మారుమోగగా.. 'సీతారాముల కల్యాణం చూతము రారండి' అంటూ భక్తజనం రామాలయాలకు బారులు తీరారు. ఈ సందర్భంగా నిర్వాహకులు దేవతా మూర్తులను భక్తిశ్రద్ధలతో.. డప్పు చప్పుళ్ల మధ్య జై శ్రీరాం నినాదాలతో ఊరేగింపుగా పుణ్యక్షేత్రాలకు తీసుకు వచ్చారు. అనంతరం వేద మంత్రోచ్చారణల మధ్య కల్యాణ క్రతువును అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామివారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకల తరువాత ఆలయ కమిటీలు అన్నదాన కార్యక్రమాలు చేపట్టగా.. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

–సాక్షి, నెట్‌వర్క్

జై శ్రీరాం నినాదాలతో మారుమోగిన ఊరువాడ



పెద్దేముల్: రాజీపూర్ గ్రామంలో.. కల్యాణోత్సవం



తాండూరు టౌన్: సీతారాముల విగ్రహాలతో కౌన్సిలర్ నీరజాబాల్‌రెడ్డి దంపతులు



అనంతగిరి: వికారాబాద్ శివారెడ్డిపేటలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల దంపతులు



కుల్కచర్ల: చౌడాపూర్‌లో సీతారాముల కల్యాణం చేస్తున్న వేద పండితులు



మోమిన్‌పేట: ఎన్కేపల్లిలో..



అనంతగిరి: వికారాబాద్ అనంత పద్మనాభస్వామి ఆలయంలో భక్తులు



పద్మనాభస్వామి ఆలయంలో తాళిబొట్టు చూపెడుతున్న పూజారి

రామస్వామి బ్రహ్మోత్సవాలు



రాములోరి కల్యాణ ఘట్టం

యాలాల: శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం జుంటుపల్లి సీతారామచంద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీతారాముల కల్యాణ ఘట్టం భక్తులకు కనువిందు చేసింది. అనంతరం భక్తజనం ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకలో స్వామివారికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. బీసీ కమిషన్ రాష్ట్ర సభ్యుడు శుభప్రద్‌పటేల్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి సంగీతారెడ్డి, యాలాల సొసైటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. జుంటుపల్లితో పాటు యాలాల మండల కేంద్రంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సిద్రాల శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.



పట్టు వస్త్రాలతో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



యాలాల: జుంటుపల్లిలో.. బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్‌పటేల్



తాండూరు రూరల్: అంతారంలో..



ధారూరు: తాళిని చూపిస్తున్న పూజారి



బంట్వారంలో..



యాలాల: మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సిద్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కల్యాణ వేడుక



దోమలో.. సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి



దౌల్తాబాద్‌లో..



పూడూరు: పెద్ద ఉమ్మెంతాల్‌లో.. బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతికిరణ్



నవాబుపేట: ఎల్లకొండలో..



తాండూరు టౌన్: మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



బొంరాస్‌పేటలో..



అనంతగిరి: రామమందిరంలో కల్యాణోత్సవం



అనంతగిరి: రామమందిరంలో దేవతామూర్తులు



అనంతగిరి: కల్యాణోత్సవంలో స్పీకర్ ప్రసాద్‌కుమార్ తదితరులు

ఎమ్మెల్యే టీఆర్ఆర్ మోసం చేశారు

- ఆయన గెలుపుకోసం ఎంతో కృషిచేశా
- కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్‌కుమార్‌రెడ్డి
- కాంగ్రెస్‌ను వీడుతున్నట్లు వెల్లడి

దోమ: అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి గెలుపుకోసం ఎంతో కృషి చేశానని, అయినా తనను మోసం చేశారని కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్ఆర్ కోరిక మేరకు గత ఎన్నికల్లో బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరి, కోసం ఎంతో శ్రమించానని, అయినా తనను గుర్తించ లేదని కేఎస్ఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. నామినేటెడ్ పదవి ఇస్తానని ఇవ్వకుండా.. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ వ్యతిరేఖత తోనే ఆయన ఎమ్మెల్యేగా గెలిచారని, ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో అలాంటి పరిస్థితి ఉండదని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో నాడు ఓట్లు అభ్యర్థించామని, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, తొమ్మిదేళ్లుగా ట్రస్ట్ పేరుతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని, అది గుర్తించే రామ్మోహన్ రెడ్డికి ప్రజలు ఓట్లు వేశారని పేర్కొన్నారు. అయినా ఎమ్మెల్యే తనను గుర్తించకపోవడం దురదృష్టకరమని వాపోయారు. దేశంకోసం, ధర్మంకోసం పని చేయడంతో పాటు, నిజాయతీ కలిగిన పార్టీతో కలిసి పనిచేస్తానని వెల్లడించారు. అనంతరం ఎంపీ రంజిత్‌రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఎంపీగా గెలుపొంది ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షుడు గోవర్ధన్, నాయకులు వెంకట్, అంజిలయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శరత్‌కుమార్‌రెడ్డి

భక్తిశ్రద్ధలతో గంధోత్సవం

ఆమనగల్లు: పట్టణంలో హజ్రత్ సయ్యద్ జలాలుద్దీన్ షావలి గంధోత్సవాన్ని మంగళవారం రాత్రి ముస్లిం నాయకులు, యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సయ్యద్ ఖలీల్, మహ్మద్ మోజం, మహ్మద్ జహంగీర్‌ల ఇంటి నుంచి గంధోత్సవం బయలుదేరింది. అనంతరం స్థానిక పట్టణంలోని ప్రధాన వీధుల నుంచి గంధోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇమామ్ మౌలానా అబ్దుల్ వాహేర్ ఆధ్వర్యంలో ప్రత్యేక దువా, ప్రార్థనలు నిర్వహించి గంధాన్ని సమర్పించారు.



దర్గా వద్ద గంధం సమర్పిస్తున్న ముస్లింలు

ఆకట్టుకున్న వీధి నాటకం

మొయినాబాద్‌రూరల్: కంప్యూటర్ యుగంలో గ్రామాల్లో నేటికీ వీధి నాటకాలతో ప్రజలను కనువిందు చేయడం ఎంతో అభినందనీయమని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో భక్త మార్కండేయ విలాసం వీధి నాటకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నాటకాన్ని నేర్పించిన పంతులు మాసుల నర్సింలు, వివిధ వేషాధారణలు, మారుతీ మతిదేవి, మార్కండ మహాఋషి, శంకరుడు వివిధ వేషాల్లో నాటకాన్ని ప్రదర్శించారు. నాటకాన్ని వీక్షించడానికి చుట్టూ పక్కల గ్రామాల నుంచి వేలాది మంది ప్రేక్షకులు తరలివచ్చారు. టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు తదితరులు ఉన్నారు.

పోలింగ్ బూత్‌లలో వసతులు కల్పించాలి

తలకొండపల్లి: మండలంలో ఎంపిక చేసిన 39 పోలింగ్ బూత్ సెంటర్‌ల్లో మౌలిక వసతులు కల్పించాలని టీడీ సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో బీఎల్‌ఓలకు సూచించారు. తాగునీటి వసతి, టాయిలెట్లు, కరెంట్, తదితర కనీస అవసరాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, మండలంలో 85 ఏళ్ల పైబడిన వృద్ధులు, వికలాంగులు కలిసి సుమారుగా 500 మంది ఉన్నారని, వీరందరు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయాలని గుర్తించినట్లు చెప్పారు. వీరందరికీ 12డి ఫామ్‌ను పంపిణీ చేశామని, పూర్తి చేసిన ఫామ్‌లను ఈ నెల 20 లోగా అందించాలన్నారు. మే 3వ తేదీ నుంచి 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.

కేంద్రం నిధులతోనే పల్లెల అభివృద్ధి

బీజేపీ మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి

మర్పల్లి: గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతోనే అని బీజేపీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల రామేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం మాట్లాడారు. పాఠశాలల అభివృద్ధి పనులు, శ్మశాన వాటికలు, కాంపోస్టు షెడ్, ఉపాధి పనుల్లో చేపడుతున్న పండ్ల తోటల పెంపకం, కూలీలకు కల్పిస్తున్న ఉపాధి తదితర పనులు కేంద్రం నిధులతోనే జరుగుతున్నాయని వెల్లడించారు. మరోసారి ప్రధాని పాలనను దేశ ప్రజలు కోరుకుంటున్నారని, చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌ను గెలిపించి, మోదీకి కానుకగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి బస్నే మల్లేశ్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు సీహెచ్ మధుకర్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అన్నపూర్ణ, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మణ్, సీనియర్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, వాసురెడ్డి, సంతోశ్‌రెడ్డి, సుభాష్, బూత్ అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, రమేష్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

బయోమైనింగ్ యంత్రాల ఏర్పాటు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: చెత్త సమస్య పరిష్కరించేందుకు మున్సిపాలిటీ పరిధి సోలీపూర్‌లో బయోమైనింగ్ యంత్రం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సేకరించిన చెత్తను సోలీపూర్ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ భూమిలో వేస్తుండటంతో ఇక్కడి ప్రజలు ఆరోగ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు రాంకీ సంస్థ సహకారంతో డంప్‌యార్డు వద్ద రూ.2కోట్ల 50లక్షలతో బయోమైనింగ్ యంత్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చెత్తను సెగ్రిసీ ప్రాసెస్ ద్వారా అన్ని వ్యర్థాలను వేరు చేసి రీసైక్లింగ్ చేసి మళ్లీ ఉపయోగపడే విధంగా తయారు చేయొచ్చని పేర్కొన్నారు. దీంతో మున్సిపాలిటీకి కూడా ఆదాయం వస్తుందని, ప్రతిరోజు ఈ యంత్రంతో 50 టన్నుల చెత్తను శుభ్రం చేయొచ్చని వెల్లడించారు. చెత్త డంప్‌యార్డు స్థలాన్ని మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మున్సిపల్ పాలకవర్గం గత ప్రభుత్వ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేయాలని ఉన్నా, పాలన పరంగా వారికి ఇబ్బందులు ఎదురయ్యాయని విమర్శించారు. అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అందరు కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.